# <u>పత్రికా ప్రకటన</u>

తేది: 07.09.2017

# <u>ట్రాఫిక్ వార్డెన్స్‌తో ట్రాఫిక్ అవగాహన</u>

విజయవాడలో సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ట్రాఫిక్‌కు అదే విధంగా వాహనాల రాకపోకలకు అంతరాయాలు ఏర్పడకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నగర పోలీసు శాఖ పలు చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో వివిధ ప్రైవేట్ ఆర్గనైజేషన్‌లు, వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, క్రమబద్ధీకరణ అలాగే అవగాహనా కార్యక్రమాల్లో పాల్గొని పోలీసులకు సహకరించి, ప్రజలకు సేవచేయడం ఆహ్వానించదగిన శుభ పరిణామమని వారిని అభినందిస్తూ, సమాజానికి అదే విధంగా దేశానికి సేవ చేయడంలో చాలా సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, క్రమబద్ధీకరణ మరియు అవగాహనకు సంబంధించి 11 ప్రైవేట్ ఆర్గనైజేషన్‌లు 100 మంది ట్రాఫిక్ వాలంటీర్లతో ఏర్పాటైన **"విజయవాడ సిటీ ట్రాఫిక్ వార్డెన్స్"** ఆర్గనైజేషన్‌ను ది.3.9.17న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అనగా ది.07.09.2017వ తేది పోలీస్ కంట్రోల్ రూమ్ జంక్షన్ నందు 32 మంది ట్రాఫిక్ వాలంటీర్లతో విజయవాడ పోలీస్ కమీషనర్ గారు నాలుగు కూడళ్ళలో తిరుగుతూ ప్రజలతో మమేకమై ట్రాఫిక్ వాలంటీర్లతో కలసి వాహనదారులకు, పాదచారులకు ట్రాఫిక్ యొక్క ఆవస్యకతను తెలియ చేస్తు వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్‌ను దరించాలని, సీటు బెల్ట్‌ను దరించాలని మరియు పాదచారులకు నిర్దేసించిన జీబ్రాలైన్‌మీద నడవాలని సూచించారు.

ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్‌నర్ గారు మాట్లాడుతూ విజయవాడ నగరంలో ట్రాఫిక్‌కు సంబందించి అనేక ఛాలెంజ్‌లు ఉన్నాయని వీటిలో ప్రధానంగా రోడ్ ఇంజనీరింగ్, ట్రాఫిక్ కంట్రోల్ మెకానిజమ్, అవగాహన తదితర అంశాలతో కూడిన సమస్యలు ముడిపడి ఉన్నాయన్నారు. ఆయా అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ట్రాఫిక్‌కు సబంధించి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనల గురించి ఎంతమంది ప్రజలకు అవగాహన ఉంది? ఉన్నా, ఎంతమంది వీటిని పాటిస్తున్నారు అనే విషయాలు కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ట్రాఫిక్ ఇబ్బందులు చాలా వరకు అధికమించి మెరుగైన సేవలు అందించేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ క్రమంలో పాఠశాల స్థాయి నుండి కళాశాలు, వేరువేరు విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యార్థులు ఇందులో పాల్గొనడం ద్వారా 100 మంది వాలంటీర్లతో ప్రారంభమైన ఈ కార్యక్రమం వేల సంఖ్యలో పెరగాలని ఆయన ఆకాంక్షించారు.

కార్యక్రమంలో విజయవాడ కమీషనర్ గారు, ఎఫ్‌ట్రానిక్స్ ఎండి శ్రీ డి.రామకృష్ణ, ట్రాఫిక్ ఇన్‌ఛార్జ్ డిసిపి శ్రీ కాంతి రాణ టాటా ఐపిఎస్, ట్రాఫిక్ ఏడిసిపిలు శ్రీ నాగరాజు గారు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ వాలంటీర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --